న్యాల్‌కల్: నిమజ్జనాలకు నారింజవాగు ప్రాజెక్టు వద్ద ఏర్పాట్లు



నారాయణఖేడ్: దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

సంగారెడ్డి: అభిషేకం చేస్తున్న యూత్ సభ్యులు, మహిళలు

గుమ్మడిదల: వీరన్నచెరువులో వినాయకుడి విగ్రహాన్ని నిమజ్జం చేస్తున్న భక్తులు

# గణేశ్ బప్పా మోరియా

*గణేశ్ నవరాత్రులను పురస్కరించుకొని వీధి వీధిన వెలిసిన గణనాథుల మండపాల్లో పక దంతుడు ప్రత్యేక పూజలు అందుకుంటు న్నాడు. భక్తులకు అన్నదానాలు చేస్తున్నారు. పలుచోట్ల లడ్డూల వేలం ఉత్సాహంగా సాగింది. పలు చోట్ల వినాయక నిమజ్జనాలు జోరుగా సాగుతున్నాయి. ఆదివారంతో నవ రాత్రులు పూర్తికావడంతో గ్రామాల్లో గణేశు లను ఊరేగించి స్థానికంగా ఉన్న చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. పలు చోట్ల మంగళవారం కూడా నిమజ్జనాలు జరుగను న్నాయి. పోలీస్ బందోబస్తుతోపాటు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.*

*- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, సెప్టెంబర్ 16*



అందోల్: జోగిపేటలో గణపతికి పూజలు చేస్తున్న భక్తులు

సిర్గాపూర్: కడ్పల్‌లో పలక జడ అల్లుతున్న రైతులు, గ్రామస్తులు



నారాయణఖేడ్: రూ.4.26 లక్షలకు లడ్డూ దక్కించుకున్న సంగమేశ్వర్‌గౌడ్



రాయికోడ్: సింగితంలో రూ.71 వేలకు లడ్డూను కైవసం చేసుకున్న అనిల్‌చారి

మనూరు: కమలాపూర్ చెరువులో

కల్హేర్: కామని చెరువులో..

సంగారెడ్డి కలెక్టరేట్: భక్తుల దర్శనాలు



రామచంద్రాపురం: ఉస్మానగర్‌లో రూ.2.80లక్షలకు లడ్డూ సొంతం చేసుకున్న కౌన్సిలర్ చిట్టి ఉమేశ్వర్ దంపతులు



ల్లారం: బీరప్ప బస్తీలో పూజలు చేస్తున్న మాజీ జడ్పీటీసీ బాల్‌రెడ్డి



సంగారెడ్డి: రూ.1.85లక్షలకు లడ్డూ దక్కించుకున్న నారాయణగౌడ్

జహీరాబాద్–బీదర్ రోడ్డుపై గుంతలను మట్టితో పూడ్చివేసిన దృశ్యం

# మమ అనిపించారు!

- తూతూమంత్రంగా రహదారి మరమ్మతులు
- రోడ్డుపై మట్టితో గుంతలు పూడ్చిన వైనం
- బీదర్, జహీరాబాద్ రోడ్డుపై తప్పని తిప్పలు

న్యాల్‌కల్, సెప్టెంబర్ 16: మండలంలోని జహీరాబాద్–బీదర్ ప్రధాన రోడ్డు మార్గంలో ప్రమాదకరంగా మారిన గుంతలను తూతూమంత్రంగా మట్టితో పూడ్చివేశారు. సోమవారం నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన 'ప్రయాణం నరకప్రాయం' శీర్షికతో ప్రచురితమైన ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించారు. మండలంలోని నారింజ వాగు ప్రాజెక్టు సమీపం నుంచి మెటల్‌కుంట గ్రామ చౌరస్తా వరకు బీదర్–జహీరాబాద్ ఆర్‌అండ్‌బీ రోడ్డుపై గుంతలు పడి అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డులో 9 కిలో మీటర్ల దూరం బీటీ మరమ్మతులకు ప్రభుత్వం రూ.3.20 కోట్ల నిధులు మంజూరు చేసి నెల లు గడుస్తున్నా మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఆదివారం నారింజవాగు సమీపంలో ప్రమాదకరంగా మారిన గుంత పక్క నుంచి బస్సును తీసుకెళ్తున్న క్రమంలో బీదర్ వైపు నుంచి వస్తున్న బైక్‌ను ఢీకొట్టిన ఘటనలో ఇరువురు యువకులు మృతి చెందగా, మరో యువకుడు బీదర్ దవాఖానలో చికిత్స పొందుతున్న విష యం తెలిసిందే.. అయితే సంబంధిత అధికారులు కంటితుడుపు చర్యగా నారింజవాగు ప్రాజెక్టు సమపంలో ప్రమాదకంగా మారిన గుంతలకు బీటీ మరమ్మతులు చేయాల్సి ఉండగా తూతూమంత్రంగా జేసీబీతో రోడ్డు పక్కన తవ్వి గుంతల్లో మట్టిపోసి పూడ్చివేశారు. మంగళవారం వినాయక విగ్రహాల నిమజ్జనం దృష్టిలో పెట్టుకొని గుంతలను మట్టితో పూడ్చి చేతులు దులుపుకొన్నారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలు సాగించే వాహనదారులు యధాస్థితిని చూసి ఇబ్బందులు తప్పేలా లేవని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తగు చర్యలు తీసుకొని వెంటనే బీటీ మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

## సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే..

మాట్లాడుతున్న సారంపల్లి మల్లారెడ్డి

సంగారెడ్డి, సెప్టెంబర్ 16: తెలంగాణ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సీపీఎం సీనియర్ నాయకుడు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి జయరాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు జాగిర్దార్లు, భూస్వాముల నుంచి లక్షల ఎకరాలను పేదలకు పంచినట్లు చెప్పారు. తెలంగాణ సాయుధ పోరాటానికి ఎలాంటి సంబంధంలేని బీజేపీ సాయుధ పోరాటాన్ని వక్రీకరించే దుర్మార్గమైన పద్ధతికి ఒడిగట్టిందని ఆరోపించారు. సాయుధ పోరాటం హిందూ, ముస్లింల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తూ చరిత్రను వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు బీరం మల్లేశం, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, ప్రవీణ్, యాదగిరి, యాదవరెడ్డి, నాయకులు రాజయ్య, అశోక్, కృష్ణ, మహేశ్, నాగభూషణం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి

సదాశివపేట, సెప్టెంబర్ 16: ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన మండల పరిధిలోని నాగ్సాన్‌పల్లిలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన సత్తయ్య(37) వినాయక నిమజ్జనానికి కందికుంట చెరువుకు వెళ్లాడు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మునిగిపోయాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సోమవారం ఉదయం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## డ్రైనేజీలో పడి మరొకరు..

అందోల్, సెప్టెంబర్ 16: ప్రమాదవశాత్తు మురికి కాల్వలో పడి వ్యక్తి మృతి చెందినట్లు జోగిపేట ఎస్సై పాండు సోమవారం తెలిపారు. మండల పరిధిలోని రోళ్ల పాడుకు చెందిన మల్లయ్య కుమారుడు వీరన్న(43) సోమవారం ఉదయం మూత్ర విసర్జనకు వెళ్లి ప్రమాదవశాత్తు మురికి కాల్వలో పడి చనిపోయాడని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి జోగిపేట దవాఖానలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## గంజాయి పట్టివేత

కోహీర్, సెప్టెంబర్ 16: జహీరాబాద్ మండలంలోని హెగ్గెల్లి గ్రామంలో ఆదివారం గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశామని జహీరాబాద్ రూరల్ ఎస్సై ప్రసాదరావు తెలిపారు. నమ్మదగిన సమాచారంతో దాడులు నిర్వహించగా షేఖాపూర్ తండాకు చెందిన రాథోడ్ హరి పట్టుబడ్డాడన్నారు. అతడి నుంచి ఐదు కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అతడితో ఉన్న మిగతా నలుగురు అర్జున్ చౌహాన్, విజయ్‌చౌహాన్, వేణు పవార్, సతీశ్‌చౌహాన్ పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. బీదర్, కొత్తగూడెం, ఒడిశా బార్డర్ నుంచి గంజాయిని తీసుకువచ్చి జహీరాబాద్ ప్రాంతంలో విక్రయిస్తున్నారని వెల్లడించారు. రాథోడ్ హరిని సోమవారం కోర్టుకు రిమాండ్ చేశామని, మిగతా వారికోసం గాలిస్తున్నామని తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వార్డుల వారీగా సవరణ

నిజాంపేట్, సెప్టెంబర్ 16: పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా ఓటర్ లిస్టు సవరణకు ఓటర్ లిస్ట్‌ను బాచెపల్లి పంచాయతీలో అందుబాటులో ఉంచామని కల్హేర్ మండల ఎంపీడీవో రమేశ్ బాబు సోమవారం ప్రకటనలో తెలిపారు. నిజాంపేట్ మండల పరిధిలోని బాచెపల్లిలో వార్డుల వారీగా ఓటరు జబిత సవరణకు అవకాశం ఉన్నదన్నారు. గ్రామస్తులు జాబితాను చూసి కుటుంభ సబ్యుల పేర్లు వేర్వేరు వార్డుల్లో ఉన్నా, వేరే అభ్యంతరాలున్నా ఈ నెల 20వ తేదీలోగా లికిత పూర్వకంగా తెలుపాలని కోరారు.

## ఎంఎంటీఎస్ సేవలను పునరుద్ధరించాలి

ఎంపీ రఘునందన్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ పుష్పానగేశ్

రామచంద్రాపురం, సెప్టెంబర్ 16: ఆర్సీపురం నుంచి తెల్లాపూర్ వరకు ఎంఎంటీఎస్ సేవలను పునరుద్ధరించాలని ఎంపీ రఘునందన్‌రావును కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పానగేశ్ కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని ఎంపీ నివాసంలో ఆయనను కలిసి ఎంఎంటీఎస్ సర్వీసులు, పోస్టు కార్యాలయం ఏర్పాటుమై మాట్లాడి వినతిపత్రం అందజేశారు. ఆర్సీపురం నుంచి తెల్లాపూర్ మీదుగా లింగంపల్లి వరకు ఎంఎంటీఎస్ సర్వీస్‌ని ఏర్పాటు చేసినప్పటికీ అది ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని, ఆర్సీపురం స్టేషన్ నుంచి తెల్లాపూర్‌మీదుగా మాత్రమే ఒక రైలు వెళ్తుందని ఎంపీ దృష్టికి తీసుకువెళ్లారు. ఎంఎంటీఎస్ సర్వీస్‌లను ఆర్సీపురం నుంచి పెంచితే ప్రజలు రైలు సేవలను సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు. ఆర్సీపురంలో పోస్టు కార్యాలయాన్ని తిరిగి ఏర్పాటు చేయాలన్నారు. ఐదుగుళ్ల పోచమ్మ ఆలయం ఆవరణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరిందని, అభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారు. స్పందించిన ఎంపీ రైల్వే అధికారులతో మాట్లాడి సర్వీస్‌లను పునరుద్ధరిస్తామని, పోస్టు కార్యాలయాన్ని సైతం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐలేశ్, సతీశ్ తదితరులు ఉన్నారు.

## నాయీ బ్రహ్మణులు రాజకీయంగా ఎదగాలి

హరీశ్‌కు నియామకపత్రం ఇస్తున్న సంఘం నాయకులు

పుల్కల్, సెప్టెంబర్ 16: నాయీ బ్రాహ్మణులు రాజకీయంగా ఎదగాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిళ్ల నాగభూషణం అన్నారు. సోమవారం ప్రపంచ క్షౌర వృత్తిదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పుల్కల్‌లో సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు మాకు తగిన ప్రాధాన్యం కల్పించాలన్నారు. గత ప్రభుత్వం లాండ్రి, క్షౌర వృత్తిదారులకు 250 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి నెలా విద్యుత్ బిల్లు వస్తున్నదని, జీరో బిల్లు వచ్చేలా చూడాలని కోరారు. జిల్లా నాయకులు శివకాంత్, రాజారాం సమక్షంలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హరీశ్, గౌరవ అధ్యక్షుడిగా రమేశ్, ఉపాధ్యాక్షుడిగా ప్రవీణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా ప్రభాకర్, ఉప కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా అంజయ్య ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా రాధయ్య, శేఖర్, భిక్షపతి, బాల్‌రాజ్, రాజు ఉన్నారు. నూతనంగా ఎన్నికైన వారికి నియామక పత్రాలను అందజేశారు.

## రోడ్డు బాగు చేయాలని ధర్నా



రోడ్డుపై ధర్నా చేస్తున్న ఆటో డ్రైవర్లు, వాహనదారులు

కోహీర్, సెప్టెంబర్ 16: జహీరాబాద్ సమీపంలోని అల్గోల్ నుంచి పొట్టిపల్లి, తదితర గ్రామాలకు వెళ్లే రహదారిని బాగు చేయాలని ఆయా గ్రామాల ఆటో డ్రైవర్లు, వాహనదారులు సోమవారం ధర్నా చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అల్గోల్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. దీంతో ఆటో డ్రైవర్లు, వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకొన్నారు. నెల రోజుల్లో రోడ్డును బాగు చేయిస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

## ఉద్యోగులకు టీఏ, డీఏ చెల్లించాలి

కోహీర్, సెప్టెంబర్ 16: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులకు వెంటనే టీఏ, డీఏలను అందజేయాలని ఉద్యోగ సంఘం నాయకులు జగదీశ్వర్, సుదర్శన్ కోరారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను నిర్వహించి ఆరు నెలలు గడిచినా తమకు ఇంతవరకు టీఏ, డీఏలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెవెన్యూ శాఖ అధికారులకు మాత్రమే ఇచ్చారని, మిగతా శాఖల ఉద్యోగులకు ఎందుకు ఇవ్వడంలేదన్నారు. జిల్లా అధికారులు స్పందించి వెంటనే తమకు రావాల్సిన టీఏ, డీఏలను మంజూరు చేయాలని కోరారు.

## ఊబ చెరువును వినాయకసాగర్‌గా మార్చాలి

సదాశివపేట, సెప్టెంబర్ 16: పట్టణంలోని ఊబచెరువును వినాయకసాగర్‌గా పేరు మార్చాలని గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకులను కొత్తగా ఏర్పాటు చేసిన చెరువు కట్ట వద్ద నిమజ్జనం చేస్తున్నామని, ఆ స్థలాన్ని వినాయకసాగర్‌గా మార్చాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షుడు రవీంద్రనాథ్, ఉత్సవ కమిటీ సభ్యులు పవన్‌కుమార్‌గౌడ్, మునిపల్లి సత్యనారాయణ, చీలమల్లన్న, చింతా గోపాల్, ఉల్లిగడ్డల నాగన్న పాల్గొన్నారు.

సంజీవన్‌రావుపేట్‌లో భజన చేస్తూ పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## దిండి యాత్రలో మాజీ ఎమ్మెల్యే

నారాయణఖేడ్, సెప్టెంబర్ 16: నారాయణఖేడ్ మండలం సంజీవన్‌రావుపేట్‌లో సోమవారం భక్తులు నిర్వహించిన దిండి యాత్రలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. భక్తులతో కలిసి భజనలు చేశారు. అనంతరం లక్ష్మీఅనంత పద్మనాభ స్వామి ఆలయంలో సప్తాహ ముగింపు సందర్భంగా ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నాయకులు సాయిరెడ్డి, భూపాల్, శంకర్‌రావు, సాత్విక్, అంజయ్య, సత్యం తదితరులు పాల్గొన్నారు. అనంతరం నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు చాంద్‌ఖాన్‌పల్లిలో గణేశ్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయకుడిని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి దర్శించుకొని పూజలు చేశారు. నాయకులు కిష్టారెడ్డి, విఠల్, గోపాల్, భూమయ్య, సంజీవ్‌యాదవ్, సాల్మన్, ఈశ్వర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించాలి

హత్నూర, సెప్టెంబర్ 16: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీ, పీఎస్‌హెచ్‌ఎంలకు ఓటు హక్కు కల్పించాలని ఎస్జీటీయూ నాయకులు సోమవారం కేంద్రమంత్రి బండి సంజయ్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్జీటీయూ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆకుల ప్రభాకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటుహక్కు కల్పించేందుకు కృషి చేస్తానని బండి సంజయ్ హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్జీటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు మధుసూదన్‌రావు, రాష్ట్ర అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం పాల్గొన్నారు.

## నేటి నుంచి స్వచ్ఛతాహీ సేవా

సంగారెడ్డి కలెక్టరేట్, సెప్టెంబర్ 16: గ్రామాల్లో మంగళవారం నుంచి అక్టోబర్ 2 వరకు 'స్వచ్ఛతాహీ సేవా' నిర్వహించనున్నట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ, మానవహారాల ఏర్పాటు, గ్రామసభ నిర్వహణ, తల్లిపేరుతో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటడం, వివిధ రకాల పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. ఇంటింటికీ తిరిగి స్వచ్ఛతపై అవగాహన కల్పించడం, స్వచ్ఛతరన్ యువజన సంఘాల సమావేశాలు, క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సంగీతం, పాటలు, డ్రాయింగ్, వాల్ పేయింటింగ్, సంప్రదాయ నృత్య ప్రదర్శన, వ్యాసరచన, చేతివృత్తుల ప్రదర్శన, సంప్రదాయ ఆటల పోటీలు ఉంటాయని, వ్యవసాయ అనుబంధ రంగాల వారిని ఈ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలన్నారు. ఆయా కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రజలందరి భాగస్వామ్యంతో స్వచ్ఛతాహీ సేవా – 2024 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళశారం ఉదయం 10 గంటలకు కలెక్టరేట్‌లో ప్రారంభమవుతాయని, మంత్రి దామోదర రాజనర్సింహా హాజరవుతారని పేర్కొన్నారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం

జిన్నారం, సెప్టెంబర్ 16: మండలంలోని మంగంపేట గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి గ్రామానికి చెందిన జంగం వీరప్ప కుటుంబీకులు విరాళం అందజేశారు. నిర్మాణంలో ఉన్న శివాలయాన్ని పరిశీలించి వారి వంతుగా రూ.లక్ష రామాలయ మాజీ చైర్మన్ వంజరి సత్యనారాయణకు అందజేశారు. గ్రామంలో శివాలయం నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందని, ఆలయానికి తమవంతుగా విరాళం అందజేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాచబోయిన మల్లేశం, నాయకులు సార నరేందర్, మున్నె రఘు, లక్ష్మణ్, వెంకటేశ్, శేఖర్‌రెడ్డి, కుమార్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహ్మద్ ప్రవక్త బోధనలు స్ఫూర్తిదాయకం

పటాన్‌చెరు, సెప్టెంబర్ 16: ఇస్లాం మత ప్రవక్త మహ్మద్ జయంతి సందర్భంగా మిలాద్-ఉన్- నబి పండుగను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. సోమవారం పటాన్‌చెరులోని ఇస్నాపూర్‌లో రాష్ట్ర కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘంలోని దివ్యాంగులకు మేరా ఇండియా సోషల్ సర్వీస్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ యువ తజిల్లా నాయకుడు మెరాజ్‌ఖాన్ హాజరై దివ్యాంగులకు బియ్యం, పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. పటాన్‌చెరు ఏరియా దవాఖానాలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో తన్వీర్ ఫారూఖ్, షేక్ ఆరీఫ్, సలీం, ముబీన్, గౌస్, ఆబేద్, జావిద్, సిరాజుద్దీన్, హఫీజ్, అమీర్, సోహైల్, ఇబ్రాహీం, బాబా, వసీం, మోయిజ్, ముజీబ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.



పటాన్‌చెరు: ఇస్నాపూర్‌లో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

***పేదలకు అన్నదానం***

సంగారెడ్డి, సెప్టెంబర్ 16: మిలాద్ ఉన్ నబీని పురస్కరించుకొని పట్టణంలోని జామే మసీద్‌లో ఆసారే ముబారక్ భక్తులు అధికసంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. డాక్టర్ ముహ్మద్ గౌస్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. కౌన్సిలర్ సోహైల్ అలీ 6వ వార్డులో అన్నదానం ఏర్పాటు చేశారు. మండల పరిధిలోని కులబ్‌గూర్‌లోని టీజేఆర్ కాలనీలో మాజీ ఉప సర్పంచ్ హశం అలీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

***గుమ్మడిదలలో రక్తదానం***

గుమ్మడిదల, సెప్టెంబర్ 16: మహ్మద్ ప్రవక్త జయంతిని పురస్కరించుకొని ముస్లింలు మిలాద్-ఉన్-నబీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని జీఎస్ఎన్ ఫంక్షన్ హాల్‌లో వాయిస్ ఆఫ్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో 128 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మూడుచింతల నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్‌రావు, నాయకులు మహ్మద్ హుస్సేన్ హాజరయ్యారు. అన్నారం, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, వైస్ యూత్ అధ్యక్షుడు ఫైయాజ్‌ఉద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండీ ఖలీల్, మైనార్టీ అధ్యక్షుడు ఎండీ అజార్, ఎండీ ఇసాఖ్, ఎస్‌కే ఇమ్రాన్, మోసిన్, ఎస్‌కే ఆజీమ్, సల్మాన్‌ఖాన్ పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

Under the instructions of my client, **Mr. Vallem Chaithanya and Mrs. B.Sujatha,** this notice is hereby given to the general public that my client is the owner of the property being All that the House on Plot No.35/B, in Sy.No. 645,648, admeasuring 140 Sq.Yds, with a total plinth area of 1881 Sq.Fts, (Ground + First Floors) roof covered with R.C.C situated at Ameenpur Village and Mandal, Sangareddy District; having acquired the same vide a Registered Agreement of Sale cum General Power of Attorney bearing Doc. No: 45340 of 2019 dated 22.10.2019 from Mr.D.Adinarayana, who in turn purchased the same vide a Registered Sale Deed bearing document no. 9222 of 2008 dated 03.07.2008 from Mrs. K.Ankamma; who in turn has purchased the same vide Registered Sale Deed bearing doc no. 23463 of 2007 dated 27.12.2007 from Mrs. V.Lakshmi

It is informed to the general public that my client, has lost/misplaced the original link document of the property i.e Registered Sale Deed bearing doc no. 23463 of 2007 dated 27.12.2007 in favour of Mrs.K.Ankamma and the same are not available in original with my client.

It is further informed that, any person who has found or who finds the above mentioned Original Title Deeds, may return the same by way of registered post to the address given below or inform the undersigned by telephone, any person/(s) having any objections, claims, right, lien, title over the said property may please contact the under signed within **15 days** from the date of publication of this notice with relevant documents in support of their claim.

**Sd/- SRIRAM REGANI, MBA, LLB.**
Advocate
Flat no # 307, MNK'S Vittal's Central Court, New Bhoiguda, Secunderabad, PIN Code # 500003.